
మెదక్, మే 13 : జిల్లా వ్యాప్తంగా పంటల మార్పిడి జరగకపోవడంతో రాను న్న రోజుల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. వానాకాలం సీజన్‌లో 6లక్షల ఎకరాలకు పైగా వరి సాగుకానుండగా, 5.60లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. దీంతో పాటు పప్పు దినుసులు ఉద్యాన పంటలు, కూరగాయల సాగు కేవలం 60వేల ఎకరాల కు మించని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన వ్య వసాయ వారోత్సవాల్లో అధికార యంత్రాంగం పంటల మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించింది. అయితే ఏ మేరకు రైతులు పంటల మార్పిడికి మొగ్గుచూపుతారో వేచి చూడాల్సిందే. ఇటీవల రైతు కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి పంటల మార్పిడి అత్యవసరమని నివేదిక సమర్పించింది. ప్రతీ వానాకాలం సీజన్‌లో వరి, పత్తి పంటలు అత్యధికంగా సాగవుతుండగా యాసంగిలో సైతం వరి అత్యధికంగా సాగవుతోంది. ఏటా వరి విస్తీర్ణం పెరుగుతుండగా, కూరగాయల సాగు తగ్గిపోతోంది. సుస్థిర వ్యవసాయం, రైతులు ఆర్థికంగా బలోపేతం కావడం, సహజ వనరుల సంరక్షణ, భవిష్యత్‌లో ఆహార భద్రత కోసం పంటల మార్పిడి తప్పనిసరి అని ప్రభుత్వం భావిస్తోంది.





# పంట మార్పిడి జరిగేదెట్లా?

- జిల్లాలో గణనీయంగా పెరుగుతున్న వరి, పత్తి సాగు - పడిపోతున్న కూరగాయలు, పప్పు దినుసుల సేద్యం

తోటలు సైతం కనుమరుగవుతున్న పరిస్థితి

## పశువుల అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

-జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు



తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 13:
మెదక్ జిల్లా వ్యాప్తంగా బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు 44వ జాతీయ రహదారిపై తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పశువుల అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పండుగ వేళ ఎక్కడా..

మిగతా 3లో...

## జన గణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



అల్లాదుర్గం మే 13 (ప్రజాజ్యోతి):అల్లాదుర్గం.. జనగణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో బుధవారం జనగణన 2027 ను తాసిల్దార్ తో కలిసి పరిశీలించారు...

3లో...

# శిశు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

**-జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి**



మెదక్ (ప్రజాజ్యోతి ) మే 13 : శిశు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి తెలిపారు. ఆడ శిశువును 3 లక్షలకు అమ్మిన తల్లి తండ్రులు కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన దంపతులు తమ 4 వ శిశువును అమ్ముకున్నారనే విషయం మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విచారణ చేపట్టారు . ఇట్టి విచారణలో కన్న తల్లి తండ్రులు తమ పాపను 3 లక్షలకు అమ్ముకున్నారని నిర్ధారించుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ లో తగు చర్యల కొరకై పిర్యాదు చేయడం జరిగినది. ఇట్టి విచారణలో తెలిసినది కూల్చరం మండలం పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన దంపతులకు ఇదివరకే 3 సంతానం ఉండగా తేదీ 27.3.2026 నాడు మెదక్ లోని ఎం సి హెచ్ హాస్పిటల్ లో ఆడ పాప జన్మించడం జరిగినది. పాపను దంపతులిద్దరూ 3 లక్షలకు కొంత మంది మధ్యవర్తుల ద్వారా అల్లినగర్, ములుగు మండలం సిద్దిపేట జిల్లాకు చెందిన దంపతులకు విక్రయించడం జరిగించడం జరిగినది. ఇట్టి విషయం పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి పాపను తీసుకువచ్చి మహిళా శిశు సంక్షేమ అధికారులకు అప్పగించడం జరిగినది అధికారులు సంబంధిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు పాపను తదుపరి సంరక్షణ నిమిత్తం సంగారెడ్డి లోని శిశుగృహ కు తరలించి ఆశ్రయం కల్పించడం జరిగినది. జిల్లాలో అక్రమ దత్తత తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తూ, ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలంటే ప్రభుత్వ నియమ నిభందనల ప్రకారం మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# చర్చిలో చోరీ కేసు ఛేదన- నిందితుడు అరెస్ట్



రాయికోడ్ మే 13 ప్రజా జ్యోతి : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని చిమ్నాపూర్ గల కుసునూర్ గ్రామ శివారులో ఉన్న హోసన్న ప్రార్థన మందిరంలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మే 12న మధ్యాహ్నం సుమారు 4 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి చర్చి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి లోపలికి ప్రవేశించి మ్యూజిక్ రిథమ్ ప్యాడ్, మౌత్ పీస్, కేబుల్స్, ఎల్ఈడి డేలైట్, వాయిస్ లైవ్ మిక్సర్ తదితర ఎలక్ట్రికల్ పరికరాలను అపహరించాడు. దొంగిలించబడిన వస్తువుల విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని అంచనా. ఈ ఘటనపై చర్చి పాస్టర్ కోడూరు అభిషేక్ ఫిర్యాదు మేరకు రాయికోడ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా మండలంలోని సిరూర్ గ్రామానికి చెందిన బేగరి మచ్చేందర్ (35)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు రౌడీ షీటర్గా గుర్తించబడినట్లు సమాచారం. అతని వద్ద నుంచి చోరీకి గురైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకుని, అనంతరం రిమాండ్కు తరలించారు. ఈ విషయాన్ని ఎస్సై చైతన్య కిరణ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించాలి-ఎస్సై




రాయికోడ్ మే 13 (ప్రజా జ్యోతి) : బక్రీద్ పండుగను శాంతియుతంగా మరియు సామరస్య వాతావరణంలో నిర్వహించేందుకు రాయికోడ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల పెద్దలు, ముస్లిం మత ప్రముఖులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించినట్లు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. పండుగ వేడుకలను పరస్పర గౌరవంతో నిర్వహిస్తూ సామాజిక ఐక్యతను కాపాడాలని సూచించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు పంపిణీ చేయవద్దని హెచ్చరించారు. అలాగే చట్ట విరుద్ధంగా ఆవులను తరలించడం, అక్రమ రవాణా చేయడం వంటి చర్యలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా పశువుల రవాణా చేయరాదని, ఎవరైనా అనుమానాస్పదంగా పశువులను తరలిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మండలంలోని మసీదులు, ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్హెచ్ఓ సూచించారు. ఈ సమావేశంలో మండల పెద్దలు, ముస్లిం మత ప్రముఖులు, యువకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రత, బాధ్యతాయుత సేవలకే సీసీ కెమెరాల ఏర్పాటు

**-పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలతో జవాబుదారీతనం పెరుగుతుంది**

**-పోలీస్ సేవల్లో నూతన మార్పులకు శ్రీకారం**

**-ప్రజలకు భరోసా.. పోలీసులకు రక్షణగా సీసీ కెమెరాలు**

**-తూప్రాన్ పోలీస్ స్టేషన్ తనిఖీలో ఎస్పీ కీలక సూచనలు**



తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే13 :మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలో ఆధునిక భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. స్టేషన్ పరిసరాలు, లాకప్ గదులు, ఎంట్రీ–ఎగ్జిట్ ప్రాంతాల్లో కెమెరాలు అమర్చడం ద్వారా పోలీస్ వ్యవస్థలో పారదర్శకత పెరగడమే కాకుండా, ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని ఎస్పీ తెలిపారు. పోలీసుల విధి నిర్వహణ తీరు రికార్డ్ అవుతుండటంతో అనవసర ఆరోపణలకు కూడా చెక్ పడుతుందన్నారు. అదే విధంగా స్టేషన్ పరిధిలో జరిగే చిన్నా పెద్ద ఘటనలు, గొడవలు, దాడులు, రికార్డుల ధ్వంసం వంటి అంశాలను సీసీ ఫుటేజ్ ద్వారా సులభంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదుదారులతో పోలీసులు ఎలా వ్యవహరిస్తున్నారో కూడా స్పష్టంగా తెలుస్తుందని చెప్పారు. తూప్రాన్, మనోహరాబాద్, నర్సాపూర్ వంటి రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు, భూ వివాదాలు, జాతరలు మరియు బందోబస్తు సమయంలో జరిగే ఘటనలను కూడా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం సులభమవుతుందని ఎస్పీ వివరించారు. ముఖ్యంగా మహిళా హెల్ప్డెస్క్ల వద్ద కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల మహిళలు ధైర్యంగా ఫిర్యాదులు ఇవ్వగలరని అన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ వెంకట రాజా గౌడ్, ఎస్ఐ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) మే 13 : పాపన్నపేట్ మండలంలోని కుర్తివాడ గ్రామంలోని జనగణన 2027 ను తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు. జనగణన 2027లో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలోని కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల గణన ప్రక్రియను అధికారులు నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, గృహ జాబితా కార్యక్రమం భవిష్యత్తు ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిసిపి ఓ జన గణన అధికారులు ఎన్యుమరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హేజ్. టీ పత్తి విత్తనాల సాగు నిషేధం

**- ఏ డి ఏ నూతన్ కుమార్ నారాయణఖేడ్.**

**- ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలు వాడి లాభాలు పొందండి.**

**నిషేధించిన పత్తి విత్తనాలు వాడి రైతులు నష్టపోవద్దు జాగ్రత్త!**



**కల్హే ర్. 13.మే. ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కలేహేరు సిర్గాపూర్ నిజాంపేట్ నాగలగిద్ద మనోహర్ తదితర గ్రామ రైతులు వ్యవసాయ అధికారులు సూచిన్నవే పత్తి విత్తనాలు వాడాలని తెలపడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన హేజ్. టీ.పత్తి విత్తనాలు పూర్తిగ నిషేధించడం జరిగింది .వచ్చే వానాకాలం సీజన్లో రైతులు హెచ్ఎ (హేజ్. టీ ) రకం పత్తి విత్తనాలను సాగు చేయవద్దని ఖేడ్ వ్యవసాయ ఏడీఏ నూతన కుమార్ హెచ్చరించారు. ఈ రకం విత్తనాలు పూర్తిగా నిషేధించబడ్డాయని, నిబంధనలు అతిక్రమించి అమ్మినా లేదా కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా అనుమానం వస్తే పంట ఆకులు, విత్తనాలను ల్యాబ్ రోటరీకి పంపించి పరిశోధించడం జరుగుతుందని .. పరిశోధనలో హెచీ. టీ.జీన్స్ ఉన్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.. ప్రతి ఒక్క రైతు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాల మేరకు నాణ్యమైన పత్తి విత్తనాలను వాడి అధిక ఉత్పత్తులను.లాభాలు పొందగలరని తెలిపారు.

# జన గణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**అల్లాదుర్గం మే 13 (ప్రజాజ్యోతి)ః**అల్లాదుర్గం.. జనగణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో బుధవారం జనగణన 2027 ను తాసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సెన్సెస్ నిర్వహించబడుతుందని, కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికీ ప్రభుత్వం ఇప్పుడు 16వ జన గణన చేపడుతుందని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సెస్ చట్టబద్ధంగా నిర్వహించబడే ప్రక్రియ అని ఇందులో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ వివరాలను ఇవ్వాలని, ఎవరు సమాచారం దాచి పెట్టకూడదని స్పష్టం చేశారు. జనగణన రెండు దశల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ చేపట్టే ఇండ్లకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు స్వీకరిస్తామని అన్నారు. ఇందులో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, గ్యాస్ కలెక్షన్, ఫోన్, ఇంటర్నెట్ ,తరచుగా వినియోగించే ఆహార ధాన్యాలు వంటి అంశాలు నమోదు చేస్తారని, మొత్తం 13 ప్రశ్నల ద్వారా గృహ వివరాలు సేకరించి డిజిటల్ గా భద్రపరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఏపిఎం రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.



# పశువుల అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**-జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు**






**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 13:** మెదక్ జిల్లా వ్యాప్తంగా బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు 44వ జాతీయ రహదారిపై తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పశువుల అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పండుగ వేళ ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించిన ఎస్పీ.. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పశువుల రవాణా తనిఖీల్లో వెటర్నరీ అధికారులతో సమన్వయం కొనసాగించాలని కూడా సూచించారు.రాత్రి వేళ తనిఖీలు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ జాకెట్లు, ట్రాఫిక్ బ్యాటన్స్ వినియోగించాలని, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.అక్రమ రవాణా లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే ప్రజలు వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలి. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు అంటూ ఎస్పీ హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో డిఎస్పి నరేందర్ గౌడ్, సిఐ వెంకట్ రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్ఐ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పులి సంచారం కలకలం. లేగ దూడపై దాడి మృతి కళేబరం స్వాధీనం పంచనామకు ఆదేశం అడవి శాఖ అధికారి



**కల్హే ర్.13.మే.ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలో పులి సంచారం కలకలం రేపుతోంది. కడ్పల్ గ్రామంలో లేగదూడపై పులి దాడి చేయడంతో గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. పశువులపై వరుసగా దాడులు జరుగుతుండటంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పులి కదలికలపై నిఘా పెంచిన ఫారెస్ట్ అధికారులు సిబ్బందిని మోహరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కడ్పల్ గ్రామానికి చెందిన రైతు జక్కుల శేఖర్కి చెందిన లేగదూడపై మంగళవారం రాత్రి పులి దాడి చేసింది. దీంతో దూడ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. దీంతో రైతులు, గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో పులి దాడి ఘటనలు పదేపదే జరుగుతున్నాయన్నారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేరు మండలం సిర్గాపూర్ మండలం చెందిన ప్రజలు పులి సంచారం ఉండడం వలన అప్రపత్తంగా ఉండాలని తెలిపారు పూర్తి చీకటి పడిన తర్వాత ఇంటికి రావడం మంచిది కాదని కావున వెలుగున్నప్పుడే తమ పశువులను మరియు రైతులు ఇంటికి చేరుకోవాలని అడవి శాఖ అధికారులు తెలిపారు పోలీస్ సంచారాన్ని తొందరగా అరికట్టడానికి కృషి చేస్తున్నామని తెలపడం జరిగింది.

# పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**-చందాపూర్‌లో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి**




**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 13 :** జిల్లా లోని చిన్న శంకరంపేట మండలంలోని చందాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులను అభినందించారు.అమ్మవారి కృపతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుతూ, దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం చందంపేట్ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సురేష్ వివాహము మండల కేంద్రంలోని రాధాస్వామి ఫంక్షన్ హాల్ లో అదే అదేవిధంగా శంకరంపేట్ బిఆర్ఎస్ కార్యకర్త హేమ.నర్సింలు కుమార్తె వివాహం కూడా మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు,పట్టణ అధ్యక్షులు హేమ చంద్రం, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, కుమార్ గౌడ్, సర్పంచ్ లు చెన్నైగౌని కృష్ణా గౌడ్, ఇమ్మడి నరేష్, నాయిని ప్రవీణ్, మాజీ సర్పంచ్ సుంకరి కుమార్ గౌడ్, మంచాల లక్ష్మణ్, తాటికొండ శ్రీలత స్వామిరాజ్, పడాల రమాదేవి శ్రీనివాస్, మండల నాయకులు యేమ చంద్రం, యేమ శ్రీనివాస్, యెల్లోళ్ల నవీన్, ఆలూరి రవి, , శేరి స్వామి, , చెన్నైగౌని శేఖర్ గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు శివరాములు, సత్యనారాయణ, పోతారాజు రాజు, పోతారాజు శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చుకల (స్పర్రౌస్ ) జీవితచరిత్ర, వాటిని పెంచే మార్గాలు

**- సెల్‌టవర్స్ (సెల్ ఫోన్ టవర్లు) వల్ల కలిగే అనుమానిత నష్టాలు- ప్రకృతి లోని జీవవైవిధ్యానికి ప్రతిరూపం పిచ్చుకలు- రైతులకు చీడపురుగులు బెడద నుంచి కాపాడే రైతు బంధువులు**





**కల్వ్ ర్. 13.మే. ప్రజా జ్యోతి :**

**జీవితచరిత్ర** – ముఖ్యమైన బిందువులుపిచ్చుకలు చిన్న శరీరపు పక్షులు; పలుసార్లు ఏడాదికి గుడ్లు వేసి మరో కీలకమైన సంతానం ఉత్పత్తి చేస్తాయి అని పత్రాలు సూచిస్తాయి .ఇవి పట్టణాలు, గ్రామాల ఆవాసాల్లో వాతావరణానికి దగ్గరగా జీవించేవి; ఇంటి చూరు, గోడల నెర్రెలు, నిల్వ ధాన్యాల్లో గుడేసి పెరగుతాయి .పిచ్చుకల ఆశ్రమకాలం సాధారణంగా చిన్నదే---బహుశా కొన్ని సంవత్సరాలు నుంచి వ్యత్యాసం ఉంటుంది; పర్యావరణం బదులైతే వాటి జనాభా త్వరగా మారిపోయే అవకాశం ఉంది.ఎటువంటి పరిస్థితుల్లో పిచ్చుకల్ని పెంచాలి (పర్యావరణం, ఆహారం, గూడు)ఆహారం: చిన్నదూ తినదగ్గ ధాన్యాలు, కీటకాలు (ఇన్సెక్ట్స్) మరియు పిచుకలకు సరిపోయే గింజలు అందించాలి; పంటల ముంగిటల దగ్గర సహజ ఆహార వనరులు పెరగేలా జాగ్రత్త చేయాలి.గూడు: ఇంటి చూరులు, గోడల నెర్రెలు లేదా నష్టాలు తక్కువగా ఉండే తాపర ప్రాంతాల్లో చిన్న గూడు పెట్టెలను అమర్చవచ్చు; మాతృశ్రామం కోసం సురక్షిత ప్రదేశాలు అవసరం .నీరు మరియు కప్పులు: తరచుగా తి0డ నీరు, స్నానం చేయడానికి చిన్న పక్క బావులు/పాత్రలు ఉంచటం ద్వారా అవి ఆకర్షించబడతాయి .సెల్ టవర్లు --- సమస్యలు, గణనీయ సాక్ష్య పరిస్థితి

**ప్రజావాదభావనలోసెల్‌టవర్ల** : (రేడియో-ఫ్రీక్వెన్సీ/ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్) పాత్ర గురించి గట్టిగానూ చర్చలు ఉన్నాయి; కొన్ని వార్తా వివరాలు, నాటకీయ కథనాలు ఈ రేడియేషన్ పిచ్చుకలు తగ్గడానికి కారణమని సూచిస్తాయి .ఇటీవలికి సంబంధించిన స్థానిక సారాంశ వార్తలు మరియు వీడియో కథనాలు సెల్‌టవర్ రేడియేషన్ పిచ్చుకలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని నిరూపణలు లేదా ప్రజా ఆందోళనలను వివరించాయి .శాస్త్రపరంగా, సెల్ టవర్ రేడియేషన్ వల్ల పక్షుల పై నేరుగా ప్రాణనాశం లేదా పెద్ద పరిణామాలు జరుగతాయని స్పష్టమైన, ంగా అంగీకృత సాక్ష్యాలు పరిమితంగా ఉన్నాయి; పరిశోధనలు మిశ్రమ ఫలితాలను చూపుతున్నాయి మరియు ప్రభావం (ఉదా. నాసిక, పునర్జన్య, చరిత్రాత్మక మార్పులు) వివిధ అంశాలపై (తీవ్రత, సమీప దూరం, ) ఆధారపడి ఉంటాయి .మీరు ఎంతగానైనా జాగ్రత్తగా చేర్చుకోవాల్సిన అంశాలు (ప్రయోజనానుసారం చర్యలు)గూడు/ఆహారం ప్రదానంగా అందించడం: పిచ్చుకల స్థానిక సంఖ్యను పెంచుటకు ఆహార మరియు నీటి సదుపాయాలను అందించండి; ఇది సాధారణ, తక్షణ సహాయంగా పనికివస్తుంది .రక్షణ: గూడు పెడే సమయంలో రసాయనికమైన పురుగు నాశినుల వినియోగం తగ్గించండి; ఇది పిచ్చుకలసహజ ఆహార (కీటకాలు) నిల్వకు సహకరిస్తుంది.పరిశోధన ఆధారాలు సేకరించడం: స్థానిక పక్షి పరిశీలకులు లేదా వన్యజీవి విభాగం నుంచి నివేదికలు తీసుకుని, మీ ప్రాంతంలో పిచ్చుకల అద్రుత్యాన్ని ట్రాక్ చేయండి; మీడియా కథనాలు ఉన్నప్పటికీ శాస్త్రీయ అధ్యయనాలను మిళితం చేయడం మంచిది .ఉదాహరణ: స్థానికంగా గుడుల సంఖ్య తగ్గితే ఏమి చూడాలి.గూడు సంఖ్యలో తగ్గుదల, మొక్కల నశనం, పురుగు ఫైల్స్ లో ప్రాముఖ్యత తగ్గడం వంటి సంకేతాలు పరిశీలించండి; ఇవి పచ్చదనం, రైతు బయలో మార్పులు లేదా ఇతర కారకాలతో కూడా సంబంధం ఉండవచ్చు .

మరింత కావాలంటే నేను చేయగలనుమీ గ్రామం/నగరాని గురించి ప్రత్యేకంగా డేటా (ఎక్కడ గూడు లు తగ్గిపోతున్నాయి, దగ్గరలో కొత్త సెల్‌టవర్ పెట్టారు లేదా ఉండడమే) పంపితే, నేను స్థానిక వార్తలు, అధ్యయనాలు.

**సెల్ టవర్ ప్రభావంపై సంకల్పం** :చూపించడానికి మరింత శాస్త్రీయ, పియర్-రివ్యూ పరిశోధనల అవసరం ఉంటుందనే విషయం గమనించండి ?.సూటిగా: పిచ్చుకల ప్రధాన ఆహారం గింజలు మరియు చిన్న శబ్దపురుగులు (ఇన్సెక్ట్స్), గూడు నిర్మాణం కోసం అలంకరణాత్మక పదార్థాలు (పత్తులు, గడ్డి, చిన్న బిళ్ళలు) ఉపయోగిస్తారు అని సూచనలు ఉన్నాయి .ఆహారం --- ముఖ్య వివరాలుగింజలు: బియ్యం, చక్కెరగింజలు, ఇతర రొటీన్ ధాన్య భాగాలు పిచ్చుకలకు ప్రధాన ఆహారమవుతాయి .పురుగు ఆధారిత ఆహారం: బుచ్చిళ్లు, కీటకాలు మరియు చిన్న తెల్లచేపలు పిల్లల అవసరాలకు ముఖ్యంగా అవసరం; వసంత కాలంలో ఇవి ఎక్కువగా తీసుకుంటారు .శారీరక అవసరాలు: ఆహారాన్ని పంపిణీచేసే పిట్టలు తరచుగా చిన్న భాగాలుగా తినే గుణం కలిగి ఉంటాయి; పట్టణాల్లో మనుషుల దగ్గర చెరిపే ధాన్యాలు, డబ్బులు కూడా వ్యవహారపు వనరులుగా ఉంటాయి .గూడు అలవాట్లు

**ముఖ్య వివరాలు** :గూడు స్థానాలు: పిచ్చుకలు ఇంటి చూరులు, గోడ పగుళ్లలో, చెట్టు పలుచోట్ల లేదా మన- గూడు పెట్టెల్లో గూడు కట్టడం ఇష్టంగా ఉంటాయి.గూడు నిర్మాణ పదార్థాలు: గడ్డి, పత్తి, చిన్న కలుషితాలు, పాడు రొట్టె తుక్కులు వంటి సులభంగా లభ్యమయ్యే పదార్థాలతో గూడు నిర్మిస్తున్నారు .పునర్జన్య విధానం: ఒక క్లచ్ సాధారణంగా 3--5 గుడ్లతో ఉంటుంది; గుడ్ల బూడిద సుమారు 12--15 రోజుల్లో ఫైల్స్ ఎగరగలిగే స్థాయికి చేరతాయి . పిల్లల సంరక్షణ మరియు పరిమితులుఉత్పత్తి కాలం: వసంతకాలంలో జంటలు గూడు కట్టి పిల్లల పెంపకంలో చురుకైన సమయం గడుపుతారు.మాతృక చర్యలు: తండ్రి-తల్లి కలసి గుడ్లు శుభ్రంగా, తాగునీటి సమీపంలో ఉండేలా చూసుకుంటారు మరియు పిల్లల కోసం ఆహారాన్ని తెస్తారు .ఒక ఉదాహరణ/అభ్యాసంమీరు పచ్చదనం ఇల్లు లేదా గడిపే ప్రదేశంలో ఉంటే, చిన్న గూడు పెట్టెలు (బయటకి తప్పని సరిగా సురక్షిత ప్రదేశంలో) మరియు సజావుగా నీరు/ధాన్యపు చిన్న పట్టికలు పెట్టడం ద్వారా పిచ్చుకలను ఆకర్షించవచ్చు.పరిధి: పిచ్చుకలు సాధారణంగా వసంతకాలం నుండి ప్రారంభించి వేసవి మొదటివరకు సంతానోత్పత్తి (వంశవృద్ధి) చేస్తాయి అని గ్రంధాలు సూచిస్తున్నాయి .సీజన్: ఎక్కువగా మార్చి--మెయి మధ్యకాలంలో జంటలు గూడు కట్టి గుడ్లు పెడతాయి; స్థానిక వాతావరణం (తాపం, ఆహార, నీరు) ఆధారంగా ఈ సమయం ముందూ లేదా వెనకైనా కావచ్చు .క్లచ్ మరియు గుడ్ల సంఖ్య: ఒక్కొక్కసారి ఒక్క ఆడ పిచ్చుక సాధారణంగా 3--5 గుడ్లు అండేస్తుంది; ఒక గుడ్లు నుంచి పక్షులఫైల్స్ సుమారు 12--15 రోజుల్లో వికసిస్తాయని సమాచారం ఉంది .పునరావృత్తి: పరిస్థితులు అనుకూలంగా ఉంటే పిచ్చుకలు ఏడాదిలో అనేక సార్లు సంతానోత్పత్తి (మరల గూడు పెట్టి గుడ్లు వేయడం) చేయగలవు --- వాతావరణం, ఆహారలభ్యత, శత్రుశక్తుల పరిస్థితి మీద ఇది ఆధారపడి ఉంటుంది .తల్లిదండ్రుల పాత్ర: తండ్రి-తల్లి ఇద్దరూ పండించిన గుడ్లను శుభ్రంగా ఉంచటం, పిల్లలకు ఆహారం తీసుకుపోవటం, గూడు బయటపెట్టే శత్రువులను జాగ్రత్తగా ఎదుర్కోవడం వంటి సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తారు .ఉపయోగకర సూచనలు (ప్రయోజనానికి)మీ ప్రాంతంలో పిచ్చుకల సంతానకాలం ఎప్పుడైతే మొదలవుతుందో ఆరంభ రుగ్మతలను గుర్తించాలంటే, మార్చి మొదలు నుంచి మే వరకూ గూడుల సంచికలు, గుడ్ల కనిపించడం, పిల్లల ప్రధానిక శబ్దాలు గమనించండి .గూడు పెట్టే కప్పకూడదు అనుకుంటే, చిన్న గూడు పెట్టెలు బయట సురక్షిత ప్రదేశాలలో అమర్చడం వల్ల పునర్జన్యాన్ని ప్రోత్సహించవచ్చు; నీరు మరియు ప్రాధమిక ధాన్యాల నిలువు సరఫరాని కూడా చూసి సహకరించండి .ప్రతి వాక్యానికి ఆధారంగా ఉపయోగించిన మూలాలు: స్థానిక పక్షి వివరాల వెబ్ పేజీలు మరియు సమగ్రమైన సమాచారం .సూటిగా: సెల్‌ఫోన్ టవర్స్.మూలంగా పిచ్చుకలపై సంభవించే ప్రభావాలు పూర్తి రీతిలో నిరూపితం కాకపోయినా, ప్రభావాల గురించి పరిశోధనలు మరియు ప్రావీణ్యపు నివేదికలు కొన్ని సూచనలు చేస్తాయి; వాటినుండి పిచ్చుకలను రక్షించడానికి ఉపయోగపడే సాధనాలు, ప్రయోగార్వ్హా నియమాలు కూడా సూచించబడినవి

**ప్రభావాల సంక్షిప్త వివరణ** :ప్రవర్తనా మార్పులు: కొన్ని ఆవేదనీయ అధ్యయనాలు పక్షుల పక్ష్య-నిర్దేశం, గూడు ఖజానా, సంభాషణ శైలిలో మార్పులు జరిగే అవకాశాన్ని సూచిస్తున్నాయి .పునర్జన్యపైన ప్రభావం: కొన్ని నివేదికల్లో గుడ్ల గుణం, పిల్లల జీవసంప్రాప్తి లేదా గుడ్లపెదవిలో మార్పులు రావచ్చని సూచనలు ఉన్నాయి, కానీ ఈ పరిణామాలపై స్థిరమైన శాస్త్రీయ ఒప్పందం లభించలేదు .ఇతర కారకులతో మిళితం: పట్టణీకరణ, రసాయన పురుగు నియంత్రకాలు, ఆహార-ఆకస్మికత వంటి కారణాలు కూడా పెద్ద పాత్ర వహిస్తాయి --- అందువల్ల టవర్‌లనే తప్పకుండా ఏకైక కారణమని చెప్పలేము .పిచ్చుకలను కాపాడడానికి సాధనాలు మరియు చర్యలు (ప్రాక్టికల్)నీరు మరియు ఆహార స్థావరాలు సరఫరా చేయడం: చిన్న నీటి పాత్రలు, శూక్ష్మ ధాన్యపు ఫీడర్లు పంజరాల లేదా గూడు సమీపంలో ఉంచడం ద్వారా స్థానిక పిచ్చుకల జీవనోపకరణం మెరుగవుతుంది.సురక్షిత గూడు పెట్టెలు: బలమైన, వాతావరణ నిరోధక గూడు పెట్టెలు బయటి పైకప్పుల మరియు గోడలలో సమర్థ స్థానాల వద్ద అమర్చడం (టవర్ డేటా నుండి దూరంగా ఉన్న చోట్ల) పునర్జన్యానికి సహాయపడుతుంది.రసాయన నివారణ: పొలాల్లో మరియు ఇంటి పరిసరాల్లో పురుగు నిరోధక రసాయనాల వినియోగాన్ని తగ్గించడం పిచ్చుకలకు కావలసిన చదునైన కీటక ఆహారాన్ని కాపాడుతుంది.

**పక్షి-స్నేహి హ్యాసింగ్ జోన్‌లు** :: నగర పునర్వ్యవస్థీకరణలో గ్రీన్ జోన్‌లు, చెట్ల పండ్లు, కట్టడాలపై పక్షుల కోసం ప్రత్యేక ఆవాసాలు ఏర్పాటు చేయడం వల్ల టవర్ సమీపంలో కూడా అవి పారిపోల్చుకునే స్థలాలు పెరుగుతాయి .పరిశీలన-రిపోర్టింగ్ పథకం: స్థానిక పక్షి-జీవవైవిధ్య సంఘాలను కలసి పిచ్చుకల సంఖ్యను ట్రాక్ చేయడం, టవర్‌ల దగ్గర లేదా కొత్త టవర్లు పెరిగే ప్రాంతాల్లో పర్యవేక్షణ నివేదికలు సిద్ధం చేయడం శాస్త్రీయ నిర్ధారణకు సహాయపడుతుంది.సాధనాల పట్టిక (సాధారణ, ఇలాంటి పనులకు ఉపయోగపడేవి)నీటి పాత్రలు, పక్షి-ఫీడర్లు -- చిన్న నీటి బౌళ్ లేదా ప్లాస్టిక్ పాత్రలు, మట్టి పాత్రలు .గూడు పెట్టెలు -- ముడి లేదా ప్రీ-బిల్ట్ పక్షిగూడు పెట్టెలు, షెల్టర్‌తో రక్షణ కలిగించేవి .

**మానిటరింగ్ టూల్స్**-- సాదారణ బైనుక్యులర్, ఫీల్డ్ నోట్స్, స్థానిక పక్షి గణన ఫార్మ్స్ (కాగితం/డిజిటల్) .అవగాహన సామగ్రి --- పోస్టర్స్, కమ్యూనిటీ వర్క్‌షాప్స్, స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా పరిసరంగా మార్పులు తెచ్చే సామర్థ్యం .రూపురేఖ లేకుండా తీసుకునే జాగ్రతలు (సంప్రదాయ సూచనలు)టవర్ నిరోధక పరిధిలో ప్రత్యక్షంగా మార్పులు చేస్తే (మొదలైన నిర్మాణ మార్పులు) సాధారణ పౌరుడి చేతుల్లో ఉండవు --- ఎలాంటి మూల్యాంకనాలు కావాలంటే స్థానిక వన్యజీవి అధికారులతో, ఎకోలజిస్ట్‌లతో సంప్రదించాలి .వ్యక్తిగతంగా చేయగల పనులు: నీటి/ఆహార సదుపాయాలు, రసాయనాల వినియోగం తగ్గింపు, సరైన గూడు పెట్టెలు అమరిక ద్వారా స్థానిక పిచ్చుకల నైవేద్యం పెంచవచ్చు .ప్రామాణిక సూచన: టవర్‌ల రఫ్ /ప్రభావాలపై కొన్ని వార్తలు, స్థానిక నివేదికలు కలవగా, దీని మెరుగైన నిర్ణయం కోసం పియర్-రివ్యూ శాస్త్రీయ అధ్యయనాలు మరియు ఎకోలజిస్టుల సలహా అవసరం అని గమనించండి మీరు స్థానికంగా చేయదగినది ఎంచుకోవలసిన సూచనలు కావాలంటే --- ఉదాహరణకు మీ గ్రామం/నగరంలో తాజా టవర్‌ల సన్నిహిత దూరాలు, పిచ్చుకల పరిమాణం, మరియు మీకు లభ్యమయిన వనరుల వివరాలు చెప్పండి; నేను వాటి ఆధారంగా స్పష్టమైన సూచనలు మరియు ఒక సాధారణ అమలు-పథకం కమ్యూనిటీకి ఇవ్వగలను .సూటిగా: సెల్-టవర్‌ల వల్ల కలిగే ప్రతిస్పందనాల అవకాశం ఉన్నప్పుడు వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ప్రజలు, కమ్యూనిటీలు మరియు అధికార?? తీసుకునే సాధ్యమైన చర్యలు ఇక్కడ ఉన్నాయి .పారదర్శక సమాచారం మరియు నియంత్రణస్థానిక టవర్‌ల ఎంఫ్ స్థాయిలసంబంధమైన డేటా పబ్లిక్ పోర్టల్స్ లేదా టెలికాం సంస్థల ద్వారా రెగ్యులర్లుగా చూడండి; ప్రభుత్వ సూచిత పరిమితులలోనే ఉంటాయని నిర్ధారించడానికి అధికారులు ఆడిట్ చేయాలి . కొత్త టవర్ అమరికలకు పంపిణీ సమయంలో వాతావరణ మరియు జనావాస ప్రభావాలపై పబ్లిక్ కన్సల్టేషన్ చేయించాలి; స్థానిక ప్లానింగ్‌లో పక్షి/వన్యజీవి ప్రభావాల పరికల్పన ఉండాలి .స్థానిక, వ్యక్తిగత చర్యలుటవర్‌లకు సమీపంగా గూడు పెట్టకపోవడం లేదా సున్నిత జీవుల ఆవాసాలకు దారితీసే నిర్మాణాలు ఏర్పాటు చేయకుటకు జాగ్రత్త వహించండి; గూడు పెట్టాల్సిన పరిస్థితులు ఉంటే టవర్‌ల నుంచి దూరంగా సురక్షిత ప్రదేశాల్లో పెట్టెలు అమర్చండి .స్థానిక పక్షుల కోసం నీటి నిల్వాలు, ఆహార స్థావరాలు (ఫీడర్లు) టవర్ ప్రభావం తక్కువ ప్రాంతాల్లో ఏర్పాటు చేయండి; ఇది పిచ్చుకలకు ప్రత్యామ్నాయ ఆశ్రయ మరియు ఆహారమార్గంగా పనిచేస్తుంది .వృక్షారోపణం మరియు గ్రీన్ బఫర్స్ పెంచడం ద్వారా శబ్దం, నీడ మరియు ఆశ్రయ స్థలాలు పెరుగుతాయి --- పక్షులకు మరింత సురక్షిత ఆవాసాలు కల్పిస్తాయి . రసాయన మరియు జీవావరణ అదుపుపంటల/ప్రాంతాలలో విస్తృత రసాయన (పురుగు నాశిన) ఉపయోగాన్ని తగ్గించండి; పిచ్చుకలకు అవసరమైన ఇన్సెక్ట్ ఆహారం అందుబాటులో ఉంచేందుకు అనుకూలంగా ఉంటుంది.

పట్లికా (పొటెంచర్) విధానాలు, మరియు సహజ పంట-ప్రయోగాలతో బయోడైవర్సిటీని ప్రోత్సహించడం ద్వారా పక్షుల పునర్జన్యానికి సహకారం లభిస్తుంది .కమ్యూనిటీ మానిటరింగ్ మరియు శాస్త్రీయ పరిశోధనస్థానిక పక్షి గణనలు (బ్రెడింగ్ సీజన్‌లో గూడు-గణనలు), ఫోటో/ఆడియో రికార్డింగ్‌లు చేసి కమ్యూనిటీలో నిల్వ చేయండి --- ఇది ప్రభావాలను పరిశోధనకు ఉపయోగపడుతుంది . స్థానిక వన్యజీవి విభాగాలు, యూనివర్సిటీల సహకారంతో పీర్-రివ్యూ క్లయిమ్స్ కోసం లాంగ్‌టర్మ్ స్థాయిలు టార్గెట్ చేయండి; వార్తల కథనాల బదులు శాస్త్రీయ శాస్త్రసాక్ష్యాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి ?.

**నిబంధనలు మరియు పోలీసీ సూచనలు**

ప్రభుత్వం మరియు టెలికాం విభాగాలు జారీ చేసిన ఎంఫ్ భద్రతా మార్గదర్శకాలను పాటించడం, టవర్ ప్లేస్‌మెంట్ ప్రతిపాదనలలో పబ్లిక్ హియరింగ్ చేయించడం వంటి విధానాలు పాటించవలసినవి

పెద్ద సముదాయ ప్రయత్నాలు (పట్టణ ప్లానింగ్ సమావేశాలు, పిటీషన్లు) ద్వారా టవర్-స్థానికరణ మార్గదర్శకాల్లో పక్షి సంరక్షణ అంశాలను చేర్పించవచ్చు

**చిన్న జాగ్రత్తలు (తక్షణంగా అమలు చేయదగినవి)**

పిచ్చుకల గూడు, నీరు, ఫీడర్‌లను టవర్‌ల దూరంగా, కనీసం టవర్ స్థలానికి సంబంధించిన షేడో/సిగ్నల్-ఎఫెక్ట్ ప్రాంతం బయట ఏర్పాటు చేయండి సాయుధంగా రసాయనాల (పురుగు నాశకాలు ) వినియోగాన్ని తగ్గించి సహజ విశ్వవైవిధ్యాన్ని ప్రోత్సహించండి స్థానిక పక్షి సంఘాలతో కలసి సీజనల్ మానిటరింగ్ చేయండి;

# శిశు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

**మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్**

**శిశు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాము**



**మెదక్ మే 13**

ఆడ శిశువును 3 లక్షలకు అమ్మిన తల్లి తండ్రులు కూల్చరం మండలం పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన దంపతులు తమ 4 వ శిశువును అమ్ముకున్నారనే విషయం మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విచారణ చేపట్టడం జరిగినది. ఇట్టి విచారణలో కన్న తల్లి తండ్రులు తమ పాపను 3 లక్షలకు అమ్ముకున్నారని నిర్ధారించుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ లో తగు చర్యల కొరకై పిర్యాదు చేయడం జరిగినది. ఇట్టి విచారణలో తెలిసినది కూల్చరం మండలం పోతిరెడ్డిపల్లి తాండకు చెందిన దంపతులకు ఇదివరకే 3 సంతానం ఉండగా తేదీ 27.3.2026 నాడు మెదక్ లోని వీజఃి హాస్పిటల్ లో ఆడ పాప జన్మించడం జరిగినది. ఆ పాపను దంపతులిద్దరూ 3 లక్షలకు కొంత మంది మధ్యవర్తుల ద్వారా అల్లినగర్, ములుగు మండలం సిద్దిపేట జిల్లాకు చెందిన దంపతులకు విక్రయించడం జరిగించడం జరిగినది. ఇట్టి విషయం పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి పాపను తీసుకువచ్చి మహిళా శిశు సంక్షేమ అధికారులకు అప్పగించడం జరిగినది అధికారులు సంబంధిత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు పాపను తదుపరి సంరక్షణ నిమిత్తం సంగారెడ్డి లోని శిశుగృహ కు తరలించి ఆశ్రయం కల్పించడం జరిగినదని డి.ఎస్.పి ప్రెస్ మీట్ లో తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుల నుండి 6 సెల్ ఫోన్లు 35 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు దీనికి సహకరించిన మెదక్ పట్టణ సీఐ మరి కానిస్టేబుల్ లకు అభినందనలు తెలిపారు.జిల్లాలో అక్రమ దత్తత తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తూ, ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలంటే ప్రభుత్వ నియమ నిభందనల ప్రకారం మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

# నూతన వంజరి సంఘం కార్యవర్గానికి ఎన్నిక

**ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే**




**నిజామాబాద్ మే 13 :**

నిజామాబాద్ జిల్లా వంజరి సంఘం నూతన కార్యవర్గాన్ని అడవి మామిడిపల్లి వంజరి సంఘం ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ గడప లోపల కులమని గడప దాటితే హిందూ అని మర్చిపోవద్దని ప్రతి ఒక్కరూ కులంతో పాటు మతాన్ని కూడా మరువకూడదని వంజరి సంఘానికి తన గెలుపును ప్రత్యేక పాత్ర ఉందని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న శంకర్ బిజెపి సీనియర్ నాయకులని వంజరి సంఘ భవనానికి తన వంతుగా ఎమ్మెల్యే నిధులనుండి కొంతమేర మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కల్హేర్ మండలంలో ప్రతి గ్రామంలో కొనసాగుతున్న జనగణన. స్వచ్ఛందంగా పాల్గొంటున్న ప్రజలు

**కల్హ ర్. 13.మే. ప్రజా జ్యోతి :**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హ ర్ లోని ప్రతి గ్రామంలో జనగణన (జనాభా లెక్కల) ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగింది. ఇందులో భాగంగా మొత్తం నాలుబైనాలుగు మంది ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి గృహాల గుర్తింపు (హౌస్ లిస్టింగ్) ప్రక్రియను చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి నివాసాలను నమోదు చేయడంతో పాటు కుటుంబ వివరాలను సేకరించారు. ప్రజలు ఎన్యు మరేటర్లకు సరైన వివరాలు అందిస్తూ సహకరించాలని అధికారులు కోరారు. ప్రజలు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది.




# పేద ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న చర్యలు విద్యుత్ అధికారులపై తీసుకోవాలి

**– డబ్బులు తీసుకొని విద్యుత్ పనులు చేస్తున్న లైన్మెన్ మధు పై చర్యలు తీసుకోవాలి**

**- ఇతను ప్రభుత్వ ఉద్యోగా పైసల ఉద్యోగా**

**- వెంచర్లు,పేద ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న లైన్మెన్ మధు**



**కొండాపూర్ ప్రజా జ్యోతిః**

విద్యుత్ సమస్య ఉందని గ్రామస్తులు సంబంధిత లైన్ మెన్ కు కాల్ చేస్తే చూస్తాను, అవునా నాకు తెలియదు, చేస్తాను, అని సంగారెడ్డిలో ఉండి సాకులు చెబుతాడు. అదే ప్రైవేటు వెంచర్లో కానీ ఫార్మ్ హౌస్ లో కానీ విద్యుత్ సమస్య ఉందంటే ఉదయం 6 గంటల్లోపు వచ్చి సమస్య పరిష్కారం చేస్తారు. మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామ లైన్మెన్ మధు విద్యుత్ సమస్య పరిష్కారం పై నిర్లక్ష్యం వహిస్తున్నాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సమస్య పరిష్కారం చేయమంటే ఆలస్యం, విద్యుత్ నెల బిల్లు వసూలు చేయడంలో మాత్రం ఎలాంటి ఆలస్యం ఉండదు. విద్యుత్ బిల్లు చెల్లించకపోతే కరెంటు కట్ చేస్తాం అనే విద్యుత్ అధికారులు సమస్య వచ్చినప్పుడు విద్యుత్ పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యమైనప్పుడు వారి జాబులు కూడా కట్ చేయాలని గ్రామస్తులు అంటున్నారు. డిడి కడతా అని డబ్బులు తీసుకుని సంవత్సరాలు అయిన డిడి కట్టకుండా మందుల గోపాల్ అనే రైతును తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ సమస్యపై గతంలో పత్రికల్లో ప్రచురించగా ఒక నెలలో సమస్య పరిష్కరిస్తా అని చెప్పిన విద్యుత్ అధికారి సంవత్సరమైనా సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు.

మారుమూల గ్రామీణ మనసాన్పల్లి పై విద్యుత్తు అధికారులు ఓవైపు లైన్మెన్ మరోవైపు మండల విద్యుత్ అధికారి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు వీరిపై సంబంధిత పై అధికారులతో పాటు జిల్లా అధికారులు స్పందించి పేరుపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**స్తంభం అమర్చుటకై 15వేల రూపాయలు బస్సులు చేస్తున్న లైన్మెన్ః** నూతనంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లకు కరెంటు స్తంభాలు అడ్డు వస్తున్నాయని దాదాపు నాలుగు ఐదు నెలల నుండి ఫిర్యాదు చేసి పదిహేను వేల రూపాయలు ఇచ్చి ఇల్లుకు ఇబ్బందిగా ఉంది ఇతరులకు ఇబ్బంది కాకుండా స్తంభం అమర్చాలని గోపన్ నర్సమ్మ అనే మహిళ వద్ద 15000 రూపాయలు లైన్మెన్ తీసుకోవడం గ్రామస్తులకు తెలియడంతో తిరిగి డబ్బులు వాపసు ఇచ్చాడు. ఆ తర్వాత ఇంకో ఇందిరమ్మ ఇల్లుకు స్తంభం అడ్డుగా ఉందని ఫోన్ చేయగానే వచ్చి పదివేల రూపాయలు తీసుకొని స్తంభాన్ని వేరేచోట అమర్చాడు. ఇతను డబ్బుల కోసం ఉద్యోగం చేస్తున్నాడా సమస్యలు పరిష్కారం చేయడానికి ఉద్యోగం చేస్తున్నాడా అనే ప్రశ్న చర్చనీయమైంది. డబ్బులు వసూలు చేస్తూ పనులు చేస్తున్న లైన్మెన్ మధు పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలకు అడ్డుగా ఉన్న స్తంభాలను ఎవరికి ఇబ్బంది కలగకుండా వేరేచోట అమర్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో మండల విద్యుత్ అధికారిపై అలాగే లైన్మెన్ పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



# విద్యతోనే వికాసం

**రాయికల్ ౨ 13:**

విద్యతోనే వికాసం అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం శ్రీరాంనగర్ గ్రామంలో 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి... మండలంలోని ఉప్పుమడుగు కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో 38లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థులు తల్లిదండ్రులను ప్రోత్సహించి విద్యార్థుల చదువుపై శ్రద్ధ పెట్టేలా ఉపాధ్యాయులు చూడాలని... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి నిధులు 38లక్షలు మంజూరు చేసారని అన్నారు. నేటి సమాజంలో విద్య తోనే వికాసం..నాణ్యమైన విద్య తోనే భీద మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వికాసం..సామాజిక ఆర్థిక అసమానతలు విద్యతో తొలగిపోతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ రాజి రెడ్డి, సర్పంచులు తళ్లపల్లి రాధిక శ్రీరామ్, కొత్తకొండ రోజా నవీన్ గౌడ్, నాయకులు రవీందర్ రావు, కోలశ్రీనివాస్, సురేందర్ నాయక్, ఎంపీడీవో చిరంజీవి, ఎంపిఓ సుష్మా, డిఈ సత్యనారాయణ, ఉప సర్పంచ్ అల్లెపు గంగాధర్, రాజమౌళి, ముత్తన్న, శ్రీనివాస్, తిరుపతి రావు, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.